

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 03, జూన్ 2025 పేజీలు - 8

### నల్గొండ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి

# ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ కలిసి పని చేయాలి

**- రాష్ట్ర రోడ్లు, సినిమా ఆటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**- జిల్లాలో రుణమాఫీ కింద రెండు లక్షల 33, 981 మంది రైతులకు రుణమాఫీ చేసాం**





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ జిల్లా సర్వోతోముఖాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులందరూ కలిసి పని చేద్దామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం ఆయన నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలకిచ్చిన సందేశంలో తెలంగాణ రాష్ట్రం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జిల్లా, రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది పోరాటాల వల్ల తెలంగాణ సాధించుకోగలిగామని,

మిగతా 3లో





# రోల్‌మోడల్‌గా తెలంగాణ రాష్ట్రం..

**అమరవీరుల స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధి..**

**25,35,964 మందికి 20,617 కోట్ల రుణమాఫీ..**

**ధాన్యం దిగుబడిలో తెలంగాణ అగ్రగామి..**

**నీటిపారుదల రంగానికి పెద్దపీట... : మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి**







సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని రాష్ట్రనీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ వేడుకలను ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్ర గేయం ఆలపించి మాట్లాడారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో పయనింప చేసేందుకు బృహత్తర ప్రణాళికలు రూపొందించుకున్నామని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్గం రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ విశిష్టతను ఆయన వివరించారు. సంక్షేమం, సామాజిక న్యాయం, గ్రీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్, ఇండస్ట్రీ, టూరిజంల అభివృద్ధికి ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టడమే విజన్ డాక్యుమెంట్ ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు.

మిగతా 3లో

**జిల్లా పోలీస్ కార్యాలయంలో**

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా సాధించుకున్నదే.. తెలంగాణ రాష్ట్రం అని, ఈ రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రజా రక్షణే ధ్యేయంగా శాంతి భద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సిఐలు, ఆర్ఐలు, యస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి భూభారతి సదస్సులు

## తహసిల్దార్ దశరథ



వలిగొండ, మేజర్‌న్యూస్ : నేటి నుండి భూభారతి సదస్సులు నిర్వహిస్తున్నామని తాహసిల్దార్ జి.దశరథ తెలిపారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. రైతులు ఎలాంటి అపోహలకు పోకుండా తమ దగ్గర ఉన్న పత్రాలను సంబంధిత అధికారులకు చూపించి మీసేవ ద్వారా అప్లికేషన్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ భూభారతి సదస్సులు అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్నామని సంబంధిత రోజున అవగాహన సదస్సులో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. సంబంధిత అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

### అత్యధిక మార్కులు సాధించిన 30 మంది విద్యార్థులకు

# విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ మెడల్‌తో సత్కారం



హాలియ, మేజర్‌న్యూస్ : హాలియా పోలీస్ స్టేషన్ నందు అనుముల మండలంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించినటువంటి 30 మంది విద్యార్థులను విలేజ్ పోలీస్ ఆఫీసర్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులను అభినందిస్తూ సత్కరించి మెడల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాలియా సీఐ జనార్దన్, ఎస్ఐ సతీష్ రెడ్డి, ఎమ్మార్వో రఘు, మున్సిపల్ కమిషనర్ రామ దుర్గ రెడ్డి, ఎంఈఓ క్రిష్ణ మూర్తి ఆర్ఐ నవీన్ మిత్ర ఐడి పార్టీ శ్రావణ్ కుమార్, టీచర్స్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# లింగ నిర్ధారణ పరీక్షల స్కానింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలి



మునగాల, మేజర్‌న్యూస్ : జిల్లాలో వరుసగా జరుగుతున్న భృణ హత్యలు ప్రైవేట్ హాస్పటల్లో స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ డబ్బుల కోసం పసి పిల్లలను చంపేస్తున్న హాస్పటల్లో పై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో సోమవారం నూతన డిఎం హెచ్ఓ చంద్రశేఖర్‌కి మునగాల మండల కేంద్రానికి చెందిన పచ్చిపాల రామకృష్ణ యాదవ్ వినతిపత్రం అందించి ఆయన మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అని ఆడపి ల్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. క్రమక్రమేనా ఇలాంటి సంఘటనలు జరిగితే మాతృత్వమే అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్లో స్కానింగ్ సెంటర్‌లపై నిగా ఉంచాలని డాక్టర్ అనుమతి చీటీ  లేకుండా మెడికల్ షాప్ వారు అబార్షన్ టాబ్లెట్ ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆడపిల్లలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని తల్లిదండ్రులు కూడా ఆడపిల్లని ఇంటికి బంగారం లాగా చూసుకోవాలని జిల్లాలో జరుగుతున్న మెడికల్ మాఫియాను కట్టడి చేయాలని వినతి పత్ర సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ ప్రజలకు అన్యాయం జరిగినట్లు మా దృష్టికి వస్తే  చర్యలు తీసుకుంటామని అలాగే ప్రైవేట్ హాస్పటల్ స్కానింగ్ సెంటర్లను పరిశీలిస్తామని తప్పులు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకుడు మేక నాగేశ్వరావు పాల్గొన్నారు.

# వివాహ విందు వేడుకల్లో పాల్గొన్న గొంగిడి దంపతులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట వాస్తవ్యులు రాచకొండ శ్రీనివాస్ కుమారుడి వివాహ విందు వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్, మాజీ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి.

# నకిలీ ఎరువులు విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేయండి

### – ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
### – రైతులు బాగుంటే సమాజం బాగుంటుంది
### – విత్తన సంచుల పంపిణీ చేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : నకిలీ ఎరువులు, విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేయండనీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు నాణ్యమైన విత్తనాల చిరు సంచుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, రైతులకు నాణ్యమైన విత్తన చిరు సంచులను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు  రెండు పంటలు పండేలా సాగునీరు అందించడమే ప్రధాన ధ్యేయం అన్నారు. రైతు బాగుంటేనే సమాజం  బాగుంటుందని రైతుకు ఎంత చేసిన తక్కువేనని అభిప్రాయపడ్డారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మునుగోడు నియోజకవర్గంలోని శివన్నగూడెం రిజర్వాయర్‌కు నీటిని తరలించే విషయంలో  తాను చొరవ తీసుకుని 1800 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామని అన్నారు. అటు శివన్నగూడెం రిజర్వాయర్ నుండి ఇటు బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ నుండి మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు రెండు పంటలు పండించే విధంగా నీరందించటమే ప్రధాన ధ్యేయమన్నారు.నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నకిలీ విత్తనాలు పంపిణీ చేసే వాళ్ళని  సహించబోమన్నారు. వాళ్ళ లైసెన్సులు రద్దుచేసి  క్రిమినల్ కేసులు నమోదు చేయాలని  వ్యవసాయ శాఖ అధికారులను తేల్చిచెప్పారు. నకిలీ విత్తనాల విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అసలు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ఉచితంగా నాణ్యమైన విత్తన సంచులను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,  మునుగోడు వ్యవసాయ శాఖ ఏడిఏ బి.వేణుగోపాల్, మానిటరింగ్ అధికారి డాక్టర్ లక్ష్మీ పూజ, మునుగోడు వ్యవసాయ అధికారి ఏస్.పద్మజ, వ్యవసాయ విస్తరణ అధికారులు మాధగోనీ నరసింహ గౌడ్, పాలకూరి యాదగిరి గౌడ్, వహీద్, జి.మౌనిక నిఖిల్ రైతులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### – జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



మునగాల, మేజర్‌న్యూస్ : జూన్10, 11, 12 తేదీలలో హుజూర్‌నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం మునగాల మండలం పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు మూడు రోజులపాటు రాజకీయ చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజలపై పెనుబారం మోపుతుందన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులను హతం చేస్తుందన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నరమేధాన్ని చేస్తుందన్నారు. మరోపక్క పాకిస్తాన్ తో చర్చలు జరుపుతూ కాల్పుల విరమణ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోపక్క ఈ దేశ పౌరులైన మావోయిస్టుల పై మారణ హోమం సృష్టిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు అవుతున్న భౌగోళిక తెలంగాణగా మాత్రమే అవతరించిందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి నేటికీ తెలంగాణ ప్రజలకు అందలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, వీరబోయిన రవి, వట్టెపు సైదులు, షేక్ సైదా, బచ్చల కూర స్వరాజ్యం, కొప్పుల రజిత, మిట్టగనుపుల ముత్యాలు, కొదమగుండ్ల నగేష్, దుగ్గి బ్రహ్మం, జూలకంటి విజయలక్ష్మి, మేకనబోయిన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీ ఎన్నిక

# మండల అధ్యక్షులుగా జింకల యాదగిరి ఏకగ్రీవ ఎన్నిక



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : మలిదశ తెలంగాణ ఉద్యమకారుల మండల నూతన కమిటీని సోమవారము ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షులుగా జింకల యాదగిరి, గౌరవ అధ్యక్షులుగా బైరు రామాంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులుగా చింతల రామకృష్ణ, పొనమౌని శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, సహాయ కార్యదర్శి మునునూరి యాదగిరి, పెద్దల శేఖర్, కోశాధికారి  చింతకింది కిరణ్, గౌరవ సలహాదారులు దుర్గం నరేష్, తంతరపల్లి వెంకటేష్, అధికార ప్రతినిధి కందాల రఘుమారెడ్డి, గౌరవ సభ్యులుగా కొంకి లక్ష్మీనారాయణ, సీత శ్రవణ్, సింగబోయిన  సత్యనారాయణ, సూరకంటి రంగారెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, కందాల సుధాకర్ రెడ్డి, ఐతరాజు బిక్షపతి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇతను ఎవరికైనా తెలిస్తే కింద నెంబర్లకు ఫోన్ చేయండి



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : పై ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి వయసు సుమారు 35 నుంచి 40 సంవత్సరాలు, ఇతను 01-06-2025న ఉదయం గుర్రంపోడ్‌లోని చార్మినార్ ప్యాలెస్ టీ స్టాల్ దగ్గర దెబ్బలతో ఉండగా 108లో నల్గొండ గవర్నమెంటు హాస్పిటల్‌కి తరలించడం జరిగింది. ప్రస్తుతం ఇతని పరిస్థితి విషమంగా ఉంది. ఇతని గురించి ఆచూకీ తెలిసిన వారు గుర్రంపోడ్ పోలీసు వారిని సంప్రదించగలరు. ఎస్ఐ గుర్రంపోడు-8712670228, సిఐ కొండమల్లేపల్లి-8712670157.

# ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ కలిసి పని చేయాలి

*(మొదటిపేజీ తరువాయి)*

తాను సైతం తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేయడం జరిగిందని, నల్గొండ అంటే నమ్మకానికి ప్రతిరూపమని, పోరాటాల పొద్దుపొడుపు అని, అలాంటి నల్గొండలో పుట్టడం సంతోషమని అన్నారు. ప్రజల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగానే తెలంగాణ రైజింగ్- 2047 పేరున పేదల సంక్షేమం కోసం సమగ్ర పాలసీలను రూపొందించిందని, ప్రపంచ స్థాయిలో తెలంగాణను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. ఆడబిడ్డల సంక్షేమంలో భాగంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు నాలుగు కోట్ల అరవై నాలుగు లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయగా, 203 కోట్ల 78 లక్షల రూపాయలు లబ్ధి చేకూర్చడం జరిగిందని, 500 రూపాయలకే ఎల్పిజి గ్యాస్ సిలిండర్ పథకం కింద రెండు లక్షల 34994 మంది లబ్ధిదారులకు 6 లక్షల 47 వేల సిలిండర్లు ఇవ్వగా, ప్రభుత్వం సబ్సిడీ కింద 18 కోట్ల 58 లక్షలు రూపాయలు ఇచ్చినట్లు చెప్పారు. మహిళలకు ఇందిరమ్మ ఇండ్లతోపాటు, విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, ఇందిరా మహిళ శక్తి పథకం కింద జిల్లా కలెక్టర్ కార్యాలయా ఆవరణలో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకున్నామని తెలిపారు. రుణమాఫీ కింద జిల్లాలో రెండు లక్షల 33,981 మంది రైతులకు 2వేల44.8 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, రైతు భరోసా కింద ఈ యాసంగిలో ఇప్పటివరకు 4,33543 మంది రైతులకు సుమారు 414 కోట్ల రూపాయలు ఖాతాలో జమ చేయడం జరిగిందని, యాసంగి ధాన్యం సేకరణలో భాగంగా నల్గొండ జిల్లాలో ఐదు లక్షల 91729 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచామని, రైతులకు ఖాతాలలో 1210 కోట్ల రూపాయలను చెల్లింపులు చేసినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీలకు సాలినా 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసేందుకు గాను 25603 కుటుంబాలను గుర్తించడం జరిగిందని చెప్పారు. జిల్లాలో నాలుగు లక్షల 84210 మంది కుటుంబాలకు 997 చౌక ధర దుకాణాల ద్వారా ప్రతి ఒక్కరికి ఆరు జిల్లాలో చొప్పున 8 వేల 868 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం చేసామని, పారదర్శకంగా కుల గణన నిర్వహించి 42% రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడం జరిగిందని, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలో భాగంగా, నల్గొండ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో పాఠశాల ఏర్పాటు చేస్తున్నామని, నల్గొండ, మునుగోడు నియోజక వర్గాలలో ఈ పాఠశాలలకు శంకుస్థాపన కూడా చేయడం జరిగిందని, భవిత కేంద్రాలలో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ఒక కోటి 20 లక్షలు అనుమతులు ఇచ్చామని, అన్ని పాఠశాలలకు మూడు లక్షల 54 వేల పాఠ్య పుస్తకాలు, 6 లక్షల 20వేల నోట్ పుస్తకాలు ఇచ్చామని ,జిల్లాలో నాలుగు ఐటిఐ లను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు కోట్ల 77 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లుగా ఆధునికరించెందుకు టాటా టెక్నాలజీతో 31 కోట్ల5 లక్షలు, ప్రభుత్వం నాలుగు కోట్ల 74 లక్షల రూపాయల అత్యాధునిక మిషనరికి ఖర్చు చేసిందని, నల్గొండ ఐటిఐ ప్రాంగణంలో 20 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా జిల్లాలో 19698 గృహాలను కేటాయించి 16,412 గృహాలకు ఉత్తర్వులు కూడా ఇవ్వడం జరిగిందని, మొదటి విడతన 1906 గృహాలు మంజూరు చేయగా 610 గృహాలు గ్రౌండ్ అయ్యాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో భాగంగా నిర్వహించిన ప్రపంచ సుందరి పోటీల సందర్భంగా ఆసియా దేశాలకు చెందిన 25 మంది సుందరిమణులు బుద్ధవనాన్ని సందర్శించడం జరిగిందని చెప్పారు. నీటిపారుదల కింద జిల్లాలో ఉదయ సముద్రం, బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద పదివేల 100 ఎకరాల కొత్త ఆయకట్టును సాగులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించడానికి పంప్ హౌస్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ఇటీవల కాలంలో 37 ఎకరాలల్లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వైద కళాశాలను ప్రారంభించుకోవడం జరిగిందని, ఐదు ఎకరాలలో 40 కోట్ల రూపాయలతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన శంకుస్థాపన చేయడం జరిగిందని ,ప్రభుత్వ ఆసుపత్రిలో 24 కోట్ల రూపాయలతో దేశంలో ఎక్కడా లేనివిధంగా క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభించడం జరిగిందని మంత్రి తెలిపారు .కనగల్ మండలంలో ఒక కోటి 58 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని, అంతేకాక దేశంలోనే మొదటిసారిగా గ్లూకోమా కంటి పరీక్షలు కనగల్లులో ప్రారంభించడం జరిగిందన్నారు. నల్గొండ పట్టణంలో లతీఫ్ సాహెబ్ గుట్ట, బ్రహ్మంగారిమఠం, శివాలయం గుట్ట ఘాట్ రోడ్ నిర్మాణానికి 140 కోట్ల రూపాయలు మంజూరై పనులు పురోగతిలో ఉన్నాయని, నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో 36 కోట్ల రూపాయలతో ఆదనపు విభాగాన్నీ నిర్మించనున్నామని, ఈ పనులు పురోగతిలో ఉన్నాయని, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు వెళ్లేందుకు నామ్ రోడ్డు పనులను కలుపుతూ నాలుగో వరుసల సిసి రోడ్డు నిర్మాణానికి 236 కోట్లు మంజూరు చేయబడ్డాయని, ఇవి ప్రారంభ దశలో ఉన్నాయని, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఎనిమిది వేల మంది కార్మికులు నిరంతరంగా థర్మల్ పవర్ స్టేషన్ లో పనిచేస్తున్నారని, రెండవ యూనిట్ గత ఏడాది డిసెంబర్లో ప్రారంభం కాగా, మిగతా మూడు యూనిట్ల నిర్మాణం పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలనే దృఢ సంకల్పంతో ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలో 86 కోట్ల 80 లక్షల రూపాయలతో 35 ఉపవిద్యుత్ కేంద్రాలు మంజూరయ్యాయని వెల్లడించారు. జిల్లా అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, నెల్లికంట సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. బాల భవన్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. వివిధ రంగాలలో ఉత్తమ సేవలందించిన ఆరుగురికి జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు. అభివృద్ధిని తెలిపే విధంగా శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ముందు మంత్రి క్లాక్ టవర్ సెంటర్లో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చాల నుంచి అమరులకు నివాళులర్పించారు.

# రోల్‌మోడల్‌గా తెలంగాణ రాష్ట్రం..

*(మొదటిపేజీ తరువాయి)*

రైతులకు.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గడిచిన 18 నెలలుగా 25లక్షల 35వేల 964 మందికి 20,617 కోట్ల రుణమాఫీ అమలు పరిచామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదట సాగు అయిన వానా కాలం, యాసంగి పంటల దిగుబడి యావత్ భారతదేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టిందన్నారు. పండిన పంటను ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడమే కాకుండా, కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు ఆయన వివరించారు. అంతటితో ఆగకుండా వ్యవసాయ చరిత్రలోనే ముందెన్నడూలేని రీతిలో సన్నాల ప్రోత్సాహానికి గాను ఒక్కో క్వింటా ఒక్కంటికి 500 రూపాయలు బోనస్ చెల్లించామన్నారు.

రైతుపక్ష పాతిగా ప్రభుత్వం తీసుకున్న విధానపర నిర్ణయాలు వ్యవసాయ రంగంలో అరుదైన రికార్డులు నమోదు చేసుకోవడం రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలకు తార్కాణంగా నిలిచిపోయాయన్నారు.

నీటిపారుదల...

అదే సమయంలో నీటిపారుదల రంగాన్ని ఆధునికరించేందుకు వినూత్న సంస్కరణలకు అంకురార్పణ చుట్టామన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్, జాన్‌పహాడ్ బ్రాంచ్ కెనాల్‌తో పాటు పలు ఎత్తిపోతల పథకాల ద్వారా రైతాంగానికి సమృద్ధిగా నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. దానికి తోడు నాగార్జునసాగర్ ఎడమ కాలువతోపాటు మూసీ, శ్రీరాంసాగర్ స్టేజీ 2 ద్వారా సమృద్ధిగా నీరు అందిస్తున్నామన్నారు. అంతేకాకుండా ఇప్పటికే ఉన్న ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించడంతో పాటు అవసరమైన ప్రతిచోట నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని కొత్తగా ఎత్తిపోతల పథకాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు.

భూభారతి...

ప్రధానంగా భూరికార్డులను ఆధునికరించి ప్రజల్లో ఏర్పడ్డ గందరగోళ పరిస్థితులను నివారించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. ఇప్పటికే మూడు నుండి 22 మండలాల్లో చేపట్టిన పైలట్ ప్రాజెక్టులు విజయవంతం అయ్యాయని దశల వారీగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.

మహిళలకు...

అన్నింటికి మించి మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకుగాను మహాలక్ష్మి పథకాన్ని అమలు పరుస్తున్నామన్నారు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, గృహజ్యోతి పథకం కింద ఉచితంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇందిరా మహిళాశక్తి కేంద్రాలు, క్యాంటీన్లు, స్వయం సహాయక సంఘాలకు శ్రీనిధి పథకం ద్వారా రుణాలు అందించి వారి వారి ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తున్నామన్నారు.

సన్నబియ్యం...

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కండ్లలో వెలుగులు నింపేందుకు అర్హులైన ప్రతి నిరుపేదకు 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం దేశ చరిత్రలోనే సువర్ణాధ్యాయంగా ఆయన అభివర్ణించారు. సాలీనా 13 వేల కోట్లపై చిలుకు వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 3.10 కోట్ల మందికి అంటే రాష్ట్ర జనాభాలో 84 శాతానికి ఉచితంగా నాణ్యమైన సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక ఘట్టంగా ఆయన పేర్కొన్నారు. పేదల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పు తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. చౌకధరల దుకాణాల ద్వారా సరఫరాను మరింత సజావుగా సాగించేందుకు వీలుగా ఈ జూన్, జులై, ఆగష్టు మాసాలకు సంబంధించిన సరుకులను ఒకేసారి లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి 18 కిలోలు, అంత్యోదయ లబ్ధిదారులకు 105 కిలోలు, అన్నపూర్ణ లబ్ధిదారులకు 30 కిలోల బియ్యం పంపిణీ ఒకేసారి అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన నిరుపేదలందరికి తెల్లరేషన్ కార్డులు అందించనున్నట్లు ఆయన తెలిపారు. కొత్త తెల్లరేషన్ కార్డుదారుల దరఖాస్తులు ఆమోదం పొందాయని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతుందని, అర్హులైన వారందరికి ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు వివరించారు.

అదే సమయంలో ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యశ్రీ ద్వారా సంవత్సరానికి పది లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌళిక సదుపాయాల కార్పోరేషన్ ద్వారా నూతనంగా ఆసుపత్రులు, క్రిటికల్ కేర్ బ్లాక్స్, నర్సింగ్ కళాశాలలు నిర్మిస్తున్నామన్నారు.

వీటన్నింటికి తోడు అతి ముఖ్యమైన యువతకు ఉపాధి, విద్యావకాశాలు మెరుగుపరిచి వారికి ఉపాధి అవకాశాలు కలిపించేందుకు గాను రాజీవ్ యువ వికాసం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అదే సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు షీ టీమ్స్, లీగల్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్‌తో పిల్లలకు, మహిళలకు రక్షణ ఏర్పాట్లు చేశామన్నారు.

ముఖ్యంగా హైదరాబాద్ మహానగరాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు గాను గ్లోబల్ సమ్మిట్, మిస్‌వరల్డ్, బయో ఆసియా వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. నగర అభివృద్ధిలో భాగమైన మెట్రోరైలు విస్తరణతోపాటు 30వేల ఎకరాలలో ఫ్యూచర్ సిటి నిర్మాణానికి రూట్ మ్యాప్ రూపొందించామన్నారు.

జిల్లాస్థాయిలో అమలు జరుగుతున్న పథకాలపై ఆయన స్పందిస్తూ అధికారులు పారదర్శకంగా పనిచేయాలని ఉద్భోదించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని సూచించారు.

సూర్యాపేట జిల్లా విషయానికి వస్తే జిల్లాలో 5లక్షల 85వేల 464 ఎకరాల వ్యవసాయ భూమి సాగులోకి వచ్చిందన్నారు. అందుకు అవసరమైన నీటిని నాగార్జునసాగర్ ఎడమ కాలువ, మూసీ, ఎస్ఆర్ఎస్పి సెకండ్ ఫేస్‌ల నుండి అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణ, కొత్త ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. 29.02 కోట్ల అంచనా వ్యయంతో నాగార్జునసాగర్ ఎడమ కాలువ, 184.60 కోట్లతో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్, 52.11 కోట్లతో జాన్‌పహాడ్ బ్రాంచ్ కెనాల్‌లను ఆధునీకరిస్తున్నామన్నారు. దానికి తోడు హుజూర్‌నగర్, కోదాడ డివిజన్‌లలో 13కోట్ల అంచనా వ్యయంతో నూతన కార్యాలయ భవనాల నిర్మాణం చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. ఒక్క సూర్యాపేట జిల్లాలోనే 50,992 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 755.35 కోట్ల విలువ చేసే 3,25,601 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 550.54 కోట్ల నగదును రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒక్క సూర్యాపేట జిల్లాలోనే 3లక్షల 26వేల 057 మంది రైతులకు ఉచితంగా 6,258 మెట్రిక్ టన్నుల నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేశామన్నారు. నీటిపారుదల రంగం నుండి విద్యావ్యవస్థ వరకు ప్రక్షాళన చేసి 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని యావత్ భారతదేశంలోనే రోల్‌మోడల్ తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తో కలిసి అమరవీరులకి నివాళులు అర్పించి, పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి మెప్మా ఆధ్వర్యంలో 169 స్వయం సహాయక సంఘాలకి 23.73 కోట్లు, డిఆర్‌డిఏ ద్వారా మొత్తం 54 కోట్ల రూపాయల చెక్‌ను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని పదవ తరగతి పరీక్షలో జిల్లాలో అత్యుత్తమమైన ప్రతిభ చూపెట్టిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, బహుమతులు అందజేశారు. తదుపరి వివిధ శాఖలచే ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్‌ను మంత్రి ప్రారంభించారు. బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట మండలం 10 మంది గౌడ సంఘం సభ్యులకి కాటమయ్య రక్షణ కిట్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, డిఆర్డీఓ వివి అప్పారావు, ఆర్డీఓ వేణుమాధవ్, డియఫ్ఓ సతీష్ కుమార్, పశుసంవర్ధక జిల్లా అధికారి శ్రీనివాస్‌లతోపాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వేసవి కాలం శిక్షణ శిబిరం క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

## అందజేసిన జిల్లా యువజన క్రీడాకారుల అధికారి ధనుంజయ





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి కాల శిక్షణ శిబిరం గత మే 1 నుండి 31 వరకు నిర్వహించారు. జూన్ 2న ఈ శిక్షణ శిబిరం కార్యక్రమాన్ని ముగింపు చేసుకొని క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన క్రీడాకారుల అధికారి ధనుంజయ పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచాలని అన్నారు అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం మంచి విద్యను అందజేస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామానికి తల్లిదండ్రులకు గురువులకు పేరు తీసుకురావాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలను బలోపితం చేయడానికి ఉపాధ్యాయులు సహకరించి విద్యార్థుల సంఖ్యను పెంచాలని రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులే అధికారులుగా ప్రజాప్రతినిధులుగా సంబంధిత హోదాలలో ఉంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు స్థానిక ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల శ్రద్ధ చూపించాలని అంతేకాకుండా చదువుపై దృష్టి కేంద్రీకరించి పాఠశాలకు పేరు తీసుకురావాలని కోరారు. నేటి బాలలే రేపటి క్రీడాకారులు అన్నారు. ఈ వేసవికాల శిక్షణ శిబిరానికి సహకరించిన హైస్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా వేసవి కాలం శిక్షణ శిబిరం వ్యాయామ ఉపాధ్యాయులు గంధమల్ల స్వామి రాజు ని మోడల్ స్కూల్ పిఈటి ఐలయ్యని, వేసవికాల శిక్షణ శిబిరం ఇంచార్జ్ పోలేపాక సాయికుమార్ మత్స్యగిరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శులు పోలేపాక బిక్షపతి, నాగెల్లి వలి, ఉపాధ్యాయులు గులాం జిలాని, పోలేపాక నాగేందర్, సింగపాక లింగయ్య, మల్లేశం, క్రీడాకారుల తల్లిదండ్రులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా అనాధ ఆశ్రమంలో అన్నదానం

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఉన్న ఇందిరా అనాధ ఆశ్రమంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు, నల్గొండ జిల్లా మిర్యాలగూడెం మండల పరిధిలోని మద్గర్ పల్లి గ్రామానికి చెందిన గొర్లపాటి సీతారాం రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆమె కుమార్తె కోట మాధవి ఆశ్రమంలో ఉన్న అనాధలకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచిపల్లి జ్యోతి పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మేడి శంకరయ్య ఇటీవల మరనిచ్చాగా ఆయన దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అంతటి నర్సింహ్మా గౌడ్ఈ కార్యక్రమంలో పీఏసియెస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి వెంకట్ రెడ్డి, ఏనుగు సుధాకర్ రెడ్డి, ఏనుగు పద్మా రెడ్డి, కాటం సత్తయ్య, మారగోని యాదయ్య, దేశబోయిన మల్లేష్, కర్ద్దూరి మల్లారెడ్డి, మేడి మల్లేష్, చింతకింది వెంకటేష్, మేడి మహేష్, మేడి శ్రీకాంత్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## – మునుగోడు ఇంచార్జి తహసీల్దార్ నెలపట్ల నరేష్



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనీ మునుగోడు ఇంచార్జ్ తహసిల్దార్ నేలపట్ల నరేష్ సూచించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రెవెన్యూ సదస్సుల కోసం మండలంలో రెండు టీమ్‌లు ఏర్పాటు చేశామన్నారు.ఒక్కో టీం లో 6 సభ్యులు ఉంటారని అన్నారు. ఈ నెల 3న టీం-1 గూడపూర్,టీం-2 జమస్తాన్ పల్లి,4న టీం-1 చీకటిమామిడి,టీం-2 చొల్లేడు,5న టీం-1 కల్వలపల్లి, టీం-2 కొంపల్లి, 6న టీం-1 ఊకొండి, టీం-2 చల్మెడ, 9న టీం-1 పులిపలుపుల, టీం- 2 కల్వకుంట్ల, 10న టీం-1 పలివెల టీం-2 కోతులారం, 11న టీం-1 కచలాపురం, టీం-2 ఇప్పర్తి, 12న టీం-1రత్తిపల్లి, టీం-2 కిస్టాపురం 13న టీం-1 సింగారం, టీం-2 సోలిపురం, 16న టీం-1 మునుగోడు, టీం-2 కోరటికల్ గ్రామాలలో పాల్గొని దరఖాస్తులను స్వీకరింకానున్నారని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం గాని భూ సమస్యలను ఏమైనా ఉంటే ఈ సదస్సులో పరిష్కరించుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ

కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలు వందరోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో పారిశుధ్యం ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని మున్సిపల్ కమిషనర్ రమాదేవి ప్రారంభించారు. పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ప్లాస్టిక్ వస్తువులను వాడవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచులు ఎర్నేని వెంకటరత్నం బాబు, పారా సీతయ్య, పలు పార్టీల నాయకులు మాజీ కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# కామ్రేడ్ రాములు ఆశయ సాధనకై అంకితం కావాలి

## – సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ సర్పంచ్ చింతలపూడి రాములు ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ రాములు 42వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, నాయకులు రాములు చిత్రపటానికి పూమాలులు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీతికి నిజాయితీకి నిలువుటద్దం రాములు అని అన్నారు. నమ్మిన ఆశయం కోసం నమ్మిన సిద్ధాంతం కోసం తన యావత్ జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడ న్నారు. భూమి కోసం, భుక్తి కోసం సాగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ సాయుధ పోరాటంలో ఈ ప్రాంతంలో నాయకత్వం వహించి నిజాం నవాబ్‌ను తరిమికొట్టి మడమ తప్పని పోరాటం చేసి నాటి యువ తరానికి ఆదర్శంగా నిలిచారన్నారు. అనేక గ్రామాల్లో భూపోరాటాలు చేసి ప్రభుత్వం బంచరాయి భూమిని పేదలకు పంచడంలో రాములుది ప్రధానపాత్ర అని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు,మామిడి వెంకటేశ్వర్లు,మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరీ,దొంతగాని సత్యనారాయణ,సుధాకర్,యల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, జడ వెంకన్న,జక్కుల శ్రీనివాస్, చెన్నగాని సైదులు, వెంకటేశ్వర్లు,కత్తి శ్రీనివాస్‌రెడ్డి, మామిడి నరసయ్య, జడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే ప్రథమంగా గౌడ మహిళలకు

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభం



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో భువనగిరి పట్టణ నివాసి ఆమరజీవి డాక్టర్ అతికం పాండరీ దంపతుల స్మారకార్థం వారి కుమారుడు ఎన్నారై డాక్టర్ అతికం గిరి ఆర్థిక సహకారంతో కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా. కల్లుగీత కార్మిక సంఘం చొరవతో ఈరోజు మండల కేంద్రంలోని గౌడ సంఘం కార్యాలయంలో పేద గీతా వృత్తిలోని మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు మాట్లాడుతూ చేతి వృత్తులలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టి వృత్తిలో పనిచేస్తున్న గీత కార్మికుల కుటుంబాలు దినదిన గండంగా బతుకును వెల్ల దీయడం జరుగుతుందని జీవనోపాధి కోసం గత్యంతరం లేని పరిస్థితులలో వృత్తిలో కొనసాగుతున్నారని ఆట్టి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గీతన్నల బతుకుల్లో మార్పులు లేనందున వారి కుటుంబ సభ్యులు కూడా తమ జీవనోపాధి కోసం ఒక పని ఎంపిక చేసుకోవాలనే ఉద్దేశంతో వారికి కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందని ఇట్టి కార్యక్రమాన్ని మహిళలంతా ఉపయోగించుకొని వారి జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విధంగా ఉండాలని ,ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ఎన్ఆర్ఐ డాక్టర్ అతికం గిరి , కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ప్రతినిధులు నాతి శ్రీనివాస్ ,నాతి గణేష్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద పూల మూలమాలను వేసి నివాళులు అర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి కళాభారతి వరకు జాతీయ జెండాలు బతుకమ్మలు, బోనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఎస్పి. రాజశేఖర్ రాజు ప్రారంభించారు. అనంతరం కళాభారతి వద్ద అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ సమస్యలపై వారి కార్యాచరణపై ఎమ్మెల్యే పవర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. అదే సమయంలో గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావించారు. దశాబ్ద కాలంగా మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి పేరుతో గత పాలకులు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. నియోజకవర్గాన్ని గాడిన పెట్టి అభివృద్ధి వైపు నడిపిస్తున్నామన్నారు. ఈ క్రమంలో అభివృద్ధిని ఓర్వలేక. గతంలో జరిగిన అవినీతి వెలుగులోకి వస్తుండటంతో కొందరు జీర్ణించుకోలేక.. సోషల్ మీడియాకు ఎక్కి పనికిరాని రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పార్టీలకు అతీతంగా మిర్యాలగూడ అభివృద్ధి కి అందరూ భాగస్వాములు కావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, ఉద్యోగ సంఘాలు, ప్రైవేట్ సంస్థలు వ్యాపారస్థులు స్వచ్ఛంధ సంస్థల వారు, పలు విభాగాల అధికారులు, ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

***వలిగొండ :*** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడిగిడుతున్న సందర్భంగా గౌరవ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేసి మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం 14 సంవత్సరాల పోరాటం తర్వాత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన తెలంగాణకు రెండుసార్ల ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపించిన గొప్ప నాయకులు కేసీఆర్ అన్నారు. పది సంవత్సరాలు బంగారు తెలంగాణ పేరు పొందిన రాష్ట్రాన్ని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అవినీతి రాష్ట్రంగా అప్పుల రాష్ట్రంగా చేశారని అంతేకాకుండా ఉచిత హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గద్దె దించి బిఆర్ఎస్ పార్టీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయంలో పలు గ్రామాలలో జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు మండల పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ అఫ్రోజ్, మండల నాయకులు ఐటిపాముల సత్యనారాయణ, కళ్లెం మారయ్య, పల్సంరాజు, పబ్బు స్వామి, ఓరుగంటి స్వామి, కొమురెల్లి సంజీవరెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, కల్కూరి రాములు, మద్రి ఐలయ్య, ఎదురుగట్ల రాములు, కొమ్మగాని వెంకటేశం, గంగారం రమేష్, కొండూరు వెంకటేశం, పబ్బు వెంకటరమణ, ఓరుగంటి స్వామి, పల్లెర్ల రామచంద్రం, కాసుల పెద్దులు,మోతే మల్లేశం మోతే వెంకటేశం, కోనపురి శ్రీశైలం, నాగేల్లి యాదగిరి, బ్యాటరీ సలీం, పోలేపాక బిక్షపతి, కడమంచి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



***మిర్యాలగూడ టౌన్ :*** ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పునకు ప్రభుత్వం కృషి



చేయాలని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలో రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన వారందరినీ, స్వరాష్ట్ర సాధన కోసం అమరులైన త్యాగధనులను స్మరించుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు వందన సమర్పణ చేశారు. అనంతరం భాస్కర్ రావు మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో రేవంత్ సర్కార్ ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. స్వయంపాలన స్ఫూర్తి కొనసాగాలని, ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన సూచించారు. శాంతియుతంగా పార్లమెంటరీ పంథాలో కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఉమ్మడి పాలనలో ఆగమైన తెలంగాణను స్వయం పాలనలో అభివృద్ధి చేసుకున్నామని పేర్కొన్నారు. సకలజనుల సంక్షేమాన్ని కొనసాగిస్తూ, సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూ, పదేండ్ల అనతికాలంలోనే తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుకొన్నామని వివరించారు. తెలంగాణ మరింత ప్రగతిని సాధిస్తూ, పాడి పంటలతో వర్ధిల్లుతూ, రైతులు, సబ్బండ కులాలు, సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సర్వముఖాభివృద్ధి చెందిందని, అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్ళిందన్నారు. కేసీఆర్ పాలనలో క్షామం నుంచి సంక్షేమం వైపునకు దూసుకెళ్లిన తెలంగాణ రాష్ట్రం రేవంత్ పాలనలో సంక్షేమం నుంచి క్షామం వైపునకు వెళ్ళిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు శూన్యం అని ఆరోపించారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. రేవంత్ సర్కార్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో తిరోగమనంలోకి వెళ్లిపోయిందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఢిల్లీ పాలకుల కబంధహస్తాల్లోకి వెళ్ళిపోయిందన్నారు. అభివృద్ధి, ప్రజాసంక్షేమంలో వెనుకంజలోకి వెళ్లిపోయిందన్నారు. కేసీఆర్ హయాంలో పకడ్బందీగా అమలైన సంక్షేమ పథకాలకు రేవంత్ సర్కార్ తూట్లు పెట్టిందన్నారు. రాష్ట్ర ప్రజలతో కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన ప్రతీ ఓటరు బాధపడుతున్నారని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మళ్ళీ పట్టం కట్టేందుకు ప్రజలు సన్నద్ధం అవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష అని భాస్కర్ రావు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



***నాగార్జునసాగర్ :*** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నందికొండ మున్సిపాలిటీ, మాజీ వైస్ చైర్మన్ ఆదాసు, నాగరాణి విక్రమ్, ఒకటో వార్డు, మాజీ, కౌన్సిలర్, మంగతా నాయక్, మున్సిపాలిటీ ఆఫీసర్, విజయ్ కుమార్, మున్సిపాలిటీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు. మాజీలు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమును, సాధించుకోవడం కొరకు, కులాలకు, మతాలకు, పార్టీలకు, అతీతం గా, తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా ఐకమత్యంతో పోరాడి కొట్లాడి సాధించుకున్న తెలంగాణ, అదేవిధంగా ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఇవ్వడానికి సహకరించిన పార్లమెంటు నాయకులకు, ధన్యవాదాలు తెలుపుతూ తెలంగాణ సాధించే సమయములో, అమరవీరులకు జోహార్లు, ప్రత్యేక రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

***హాలియా :*** హాలియా కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ



దినోత్సవము సందర్భంగా జాతీయ జెండా పతాక ఆవిష్కరణ మహోత్సవము ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి, మహాత్మా గాంధీ, తెలంగాణ తల్లి గార్ల చిత్రపటానికి పూలమాలవేసి, ఆనంతరం కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కాకునూరి నారాయణ గౌడ్, జిల్లా నాయకులు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు గౌని రాజ రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాసులు, ఓబీసీ మండల అధ్యక్షుడు పిల్లి ఆంజనేయులు, కుందూరు రాజేందర్ రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, తాజా స్థానిక కౌన్సిలర్ తక్కలపల్లి సైదులు, ప్రసాద్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మోయినీద్దీన్, గడ్డం రమణయ్య, చెరుకుపల్లి ముత్యాలు, బాబుదిన్, అన్వర్, చవ్వాకుల రాజు, సుధాకర్ రెడ్డి, ఒట్టిగోట్టి శ్రీనివాసులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవల్లి రంజిత్, చందు నాయక్, బొంగరాల యేసు రాజు, యాదగిరి రెడ్డి,లింగాల ప్రభాకర్, అక్బర్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

***మునుగోడు :*** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం 11వ వేడుకలను



పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోనీ ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించినారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులు కార్యకర్తలు, అధికారులు, పోలీసులు జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాబోయే కాలంలో మునుగోడును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మునుగోడు నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మనకోసం మనం బ్రతకడం స్వార్థం, రాష్ట్రం కోసం దేశం కోసం సమాజం కోసం బ్రతకాలన్నారు. నా రాష్ట్రం,నా దేశం అనే అభిప్రాయం ప్రతి మనిషిలో ఉండడం అవసరన్నారు. అధికారంలో ఉండొచ్చు ఉండకపోవచ్చు కానీ మన రక్తంలో మన దేశం మన రాష్ట్రం అనే భావన ఉండాలన్నారు. మనమంతా ఒకటే మనమందరం ఐక్యమత్యంగా ఉందాం అని భవిష్యత్తు తరాలకు చాటి చెప్పడానికి జెండా పండుగలు చేయాలన్నారు. నేనొక్కడినే అనుకుంటే అభివృద్ధి జరగదు నాతోపాటు మీరందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది అన్నారు. నాయకుడు అనే వాడు గ్రామస్థాయిలో గాని రాష్ట్రస్థాయిలో గాని మానవత్వంతో ఆలోచించాలి. అప్పుడే ప్రజల మనసుల్లో ఉంటాడన్నారు.అధికారిక క్యాంపు కార్యాలయ వేదిక ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఉండాలనే సొంత ఖర్చుతో ఆధునికరించామని గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న జాల వెంకన్న, తాటికొండ సైదులు, నకిరికంటి యాదయ్య మాదగొని రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర విభవ దినోత్సవ వేడుకలను సోమవారం కోదాడ పట్టణంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కమిషనర్ రమాదేవి జాతీయ జెండా ఎగురవేశారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి సెలవేగంగా జరుగుతుందని అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎర్నేని వెంకటరత్నం బాబు, పారా సీతయ్య, మాజీ కౌన్సిలర్లు, పలు పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తెలంగాణవాదులు పాల్గొన్నారు.

***బిఆర్ఎస్ ఆధ్వర్యంలో***

కోదాడ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, జాతీయ జెండాను ముఖ్య నాయకులు పైడిమర్రి. సత్తిబాబు, పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్‌లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అనంతగిరి రోడ్డులోతెలంగాణ తల్లి, కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

***చింతపల్లి :*** చింతపల్లి మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఘనంగా నిర్వహించారు. తహిసిల్దార్ ఆఫీస్‌లో తహసిల్దార్ రామకాంత్ శర్మ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుజాత, చింతపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై ముత్యాల .రామ్మూర్తి, ఐసిడిఎస్ లో సిడిపిఓ.సక్కుబాయి, ప్రభుత్వ దావఖానాలో డాక్టర్ .శ్రీదేవి, మాల్. వీటి నగర్ ప్రభుత్వ దావఖానాలో డాక్టర్. వంశీ ,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ ..పి.శ్రవణ కుమారి, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ. అంజయ్య,, అదేవిధంగా చింతపల్లి మండల వ్యాప్తంగా ప్రభుత్వ ,ప్రైవేట్ కార్యాలయాలలో జూన్ 2 తెలంగాణ వచ్చిన సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా గోడకొండ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ జరుపుల. పద్మ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు .పవన్ కుమార్, మాస .భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు .శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ .పాషా భాయ్, మల్లోజు .గోపి,, గోవర్ధన చారి సురిగి. జంగయ్య, చంద్రయ్య, ప్రవీణ్ శర్మ, పోల. అశోక్, మహేష్, మదార్, గ్రామపంచాయతీ కారోబార్ మహేష్, సుధాకర్, గ్రామ పెద్దలు, గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ గ్రామాలలో పంచాయతీ సెక్రటరీలు జెండా ఆవిష్కరణ చేశారు. మాల్ ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో ప్రిన్సిపాల్ వీరేశం జెండా ఆవిష్కరణ చేశారు. అకాడమిక్ డైరెక్టర్ కాజా నవాజ్ విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శాంతినికేతన్ ప్రిన్సిపాల్ బోదాస్ శ్రీనివాస్ జండావిష్కరణ చేశారు.

***ఈ రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో***



చింతపల్లి మండలం గోడకొండ్ల, మాల్ వీటి నగర్ లోని ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ వీరేశం జెండా ఆవిష్కరణ చేశారు. పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు. అదేవిధంగా డైరెక్టర్ కాజ నవాజ్, గ్రామ ప్రజలకు, విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, అధికారులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అధ్యాపకులు సత్యనారాయణ, శంకర్, పీఈటి రమేష్, ఇన్నారెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# డాక్టర్ పెద్దీస్ కంటి ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని విద్యానగర్‌లో సోమవారం డాక్టర్ పెద్దిస్ కంటి ఆసుపత్రిని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మంచి వైద్యం అందించాలని, అత్యాదునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి వైద్య సేవలను జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ పెద్ది సంతోష్ మాట్లాడుతూ నూతన టెక్నాలజీతో అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తామని దీన్ని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం డా.పెద్ది సంతోష్ ను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టిమంజుల వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్ భాష బోయిన రాజేష్, డాక్టర్ సిహెచ్ జగన్మోహన్ రావు, డాక్టర్ వి.రాజలింగం,కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, ఆసుపత్రి ఎం డి. పెద్ది మురళి,డైరెక్టర్ పెద్ది.సుకేష్,పసుపునూరి నాగభూషణం, పసుపు నూరి మనోహర్, గడ్డం సోము చంద్, డా. మానవ్, డాక్టర్ మోహన్, డాక్టర్ లింగా కిరణ్, డాక్టర్ విజయ్ శర్మ, డాక్టర్ కరణ్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ సంధ్యా మేడం,సుదర్శన్ రెడ్డి, మంచాల రిషికేష్ నూనె వెంకటేష్, అశోక్, భాస్కర్, మందడి ఉపేందర్ రెడ్డి, పలువురు తదితరులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగం ఆర్టికల్ 3 ద్వారానే

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సహకారం

### బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగం ఆర్టికల్ 3 ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ఉపయోగించుకొని తెలంగాణ ఉద్యమాన్ని ప్రజలు అంతా నిర్వహించాలని ఈరోజు తెలంగాణ రాష్ట్రం సహకారమైందంటే బాబాసాహెబ్ స్ఫూర్తి ముందు చూపు ప్రధాన కారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ సిర్పంగా శివలింగం, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ అనాజిపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ మైలారం వెంకటేష్, నాయకులు మంద శివ మాదిగ, కరీం, తుంగ మధు లు తదితరులు పాల్గొన్నారు.

# వందరోజుల ప్రణాళిక విజయానికి ప్రతిజ్ఞ

### - కమిషనర్ రామలింగం




భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు మొదటి రోజు అయినందున కార్యాలయంలో శ్రీయుత మున్సిపల్ కమిషనర్ శ్రీ రామలింగం ఆధ్వర్యంలో వార్డు నోడల్ అధికారులు మరియు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళిక విషయమై వారికి తగు సూచనలు జారి చేసి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. సమావేశం అనంతరం కార్యాలయంలో మానవహారం నిర్వహించి వందరోజుల ప్రణాళిక విజయానికి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇటి కార్యక్రమంలో అధికారులు, నోడల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ జరిగిన ట్రాఫిక్ సమస్య తీరలే

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటిగా మారడంలో గత ప్రభుత్వ హయాంలో జానపహడ్ రోడ్డు,పాత నేరేడుచర్ల రోడ్డుతో పాటు రామాపురం రోడ్డులోని కొంత మేరకు రోడ్డు విస్తరణ, అభివద్ధి పనులకు శ్రీకారం చుట్టినప్పటికి సాగదీతతో పనులు జరిగిన ట్రాఫిక్‌తో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా జాన్‌పహడ్ రోడ్డులో అధికారుల,ప్రజాప్రతినిధుల నడుమ రోడ్డు విస్తరణ పనులు కొంత అటూ ఇటూ జరిగిన పూర్తిస్థాయిలో ప్రధాన కూడలి వద్ద విస్తరణ పనులు జరగకపోవడంతో ప్రధాన హైవే నుండి జాన్‌రోడ్డు వైపు వచ్చే భారీ వాహనాలు, బస్సులు తిరిగేటప్పుడు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్న అధికారులు,కాంట్రాక్టర్ ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో అసంపూర్తిగా విస్తరణ పనులు జరిగిన ప్రాంతంలో భారీ వాహనాలకు తీవ్ర అసౌకర్యం ఉండగా ఎక్కువ సేపు ద్విచక్ర వాహనదారులు వాహనాలను నిలుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మున్సిపాలిటి వారు తమ విధులను సక్రమంగా నిర్వహించకపోవడంతో ఇదే అదునుగా విస్తరణ జరగకుండా మిగిలిపోయిన ప్రాంతంలో నూతన కట్టడాలు,రేకులతో విస్తరణ పనులు చేపట్టి వేలకు వేలు కిరాయిలు తీసుకుంటే ఉన్న నడిరోడ్డుపై నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోకపోవడం దీనికి ప్రధాన కారణమని ప్రజలు విమర్శిస్తున్నారు.జాన్‌పహడ్ రోడ్డుతో పాటు మున్సిపాలిటి పరిధిలోని ఇతర విస్తరణ పనులు జరిగిన రోడ్డులో డ్రై నేజీ నిర్మాణాలు నిర్ణయించిన స్థలం కాకుండా రోడ్డును కుదించేలా జరిగిన ఏ ఒక్కరు పట్టించుకున్న పాపాన పోలేదని, ఇదంతా భవిష్యత్తు తరాలకు ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని దీనికి తోడు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టిన తరువాత డ్రై నేజీ అవతలి భాగంలో వేయాల్సిన విద్యుత్ స్తంభాలు రోడ్డు వైపుకు వేస్తూ ఇష్టానుసారంగా విద్యుత్‌శాఖ వారు పనులు జరుపుతున్న సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యుత్ ధీపాలు వేసి నెలలు కావస్తున్నా ఇంత వరకు విద్యుత్ సప్లై ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. రోడ్డుకు మధ్య డివైడర్లు నిర్మించిన పార్కింగ్ సౌకర్యం లేక అడ్డగోలుగా పార్కింగ్ చేస్తుండటంతో పాటు తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకునే వ్యాపారస్తులు సైతం అదే రోడ్డులో వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తూ ఉండటంతో వెళ్లి వచ్చే వాహనదారులకు నడచుకుంటూ వెళ్తే ప్రజలకు సైతం తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ట్రాఫిక్ నియంత్రణ చేయాల్సి పోలీస్ సిబ్బంది కేవలం కెమెరాలతో జరిమానా వేయడానికే పరిమితమయ్యారన్న విమర్శలు ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులతో పాటు పంచాయతీరాజ్,ఆర్అండ్‌బి శాఖల అధికారులు అసంపూర్తిగా ఉన్న విస్తరణ పనులను వెంటనే చేపట్టి, కాంట్రాక్టర్‌తో సంపూర్ణ పనులు జరిగేలా చూడాలని, విద్యుత్ దీపాలు వెంటనే వెలిగించాలని, ట్రాఫిక్ నియంత్రణ సాయం కాలం వేళలో అధికంగా ఉంటున్నందున పోలీస్ సిబ్బందిని విధిగా విధులు నిర్వహించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రిశ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి యాదగిరిగుట్ట ఆలయ సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా ఆలయ అతిధి గృహం వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ. కార్యక్రమం ఆలయ ఈవో వెంకట రావు నిర్వహించారు. పతాక ఆవిష్కరణ తదుపరి ఆలయ ఈవో మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు అధికారులు, సిబ్బంది మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు, భక్తుల పట్ల మర్యాద పూర్వకంగా మెలగాలని సిబ్బందిని కోరారు. ఈవో అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆలేరు, రాజాపేట, తుర్కపల్లి మండలం, బొమ్మలరామరం, యాదగిరిగుట్ట, మోటకొండూర్, మండలాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండా ఎగురవేసారు.

**మునుగోడు :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల



కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ నాయకులు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం, పాలగోని సైదులు గౌడ్, మారగోని అంజయ్యగౌడ్, మాదనబోయిన పరమేష్, మేకల శ్రీనివాస్ రెడ్డి, జంగిలి సాంబయ్య, యడవెల్లి సురేష్, దాం నరసింహ, కందుల లింగస్వామి, అయితగోని విజయ్,దోటి కరుణాకర్, బోయపర్తి సురేందర్, బోయపర్తి సైదులు, కంబాలపల్లి యాదగిరి, జీడిమడ్ల జలంధర్, పందుల సురేష్, బండారు శ్రీనివాస్, నందిపాటి అంకన్న,ఐతరాజు పర్వతం, దుబ్బ రాజశేఖర్, పందుల రాజేష్, వరంగంటి శంకర్, సురిగి రవి, యాదయ్య, సింగపంగా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణలో ప్రతి రైతు,



ప్రతి నిరుపేద, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి అట్టడుగు వర్గానికి, ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో రైజింగ్ తెలంగాణ ముందుకు పోతున్న దశలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రజల సంక్షేమమే ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగుతుందన్నారు.ప్రజాపాలన ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలో మొదటిగా నిలిపిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా విపరీతంగా సంక్షేమ పథకాలు ఇచ్చే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముందు ఉన్నాడన్నారు. భారతదేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో నూతన ట్రాక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**చండూర్ :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా



పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ పార్టీ కార్యాలయం దగ్గర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక చౌరస్తాలో ఉన్న అమరవీరుల స్థూపానికి, తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ పోరాట యోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఎందరో విద్యార్థి అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ దొరల పాలనలో, నేడు వేర్పాటు వాదుల పాలనలో నిరాదారణకు గురైందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సబ్బండ వర్ణాల సామాజిక తెలంగాణ అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని అన్నారు. పదేండ్ల బి ఆర్ ఎస్ పాలనలో, నేటి కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదని, దేశంలో రాష్ట్రం లో ఒకే ప్రభుత్వం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని, రానున్న రోజుల్లో తెలంగాణ లో అధికారం బిజెపి దేనని దానిని ఎవరూ ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, ఉద్యమకారులు కళ్ళెం సురేందర్ రెడ్డి, పేర్ల గణేష్, సామ వెంకట్ రెడ్డి, మున్సిపల్ పార్టీ ప్రధాన కార్యదర్శులు సోమ శంకర్, భూతరాజు స్వామి, మున్సిపల్ నాయకులు దోటి శివ, కారింగు విజయ్, సామ రఘుమారెడ్డి, మంచుకొండ సాగర్, గండు శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు చెరిపల్లి కృష్ణ, పున్న అరుణోదయ, గన్నవరం నాగరాజు, కారింగు రాజు పాల్గొన్నారు.



**మునగాల :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునగాలలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం సైదులు, ఉప్పల జానకి రెడ్డి, ఉప్పుల యుగంధర్ రెడ్డి, కొమ్ము ఈదరావ్, సిపిఎం నాయకులు దేవరం వెంకట రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి చల్లంచర్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ సిహెచ్ ఉపేందర్, పాల్గొన్నారు.



మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈధరావ్ జాతీయ జెండాని ఆవిష్కరించి, స్వీట్లు పండ్లను పంచినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు భీమ పంగు శంకర్, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి రషీద్, బీసీ సంఘం నాయకులు పసుపులేటి గోపి, శెట్టి గిరి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, రాము, శర్మ, శీను, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని సోమవారం భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, మండల పరిషత్



కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్ గౌడ్, స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో సంస్థ చైర్మన్ డాక్టరు యన్.కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి జాతీయ జెండాలను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వర రావు, ఎమ్మార్పై వెంకట్ రెడ్డి, ఉద్యోగులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**మఠ్రిగూడ :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు మూడు రంగుల జాతీయ జెండాను ఎగరవేశారు. మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో మునయ్య ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. రక్షక బట నిలయంలో ఎస్సై మునగాల కృష్ణారెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు.



**మఠ్రిగూడ :** తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద వారి త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, మాజీ సర్పంచ్లు, జంగిలి రవి,వెన్నమళ్ళ నర్సింహా, ఐతపాక జంగయ్య, మార్నేని ఉదయ్య, కొట్టం రమేష్ యాదవ్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఎలిమినేటి సత్తిరెడ్డి, కుక్కడపు ముత్యాలు గౌడ్, గొట్టిముక్కుల ప్రకాష్, కొట్టం శ్రీనివాస్ యాదవ్, సిలువేరు యాదయ్య, మాధగోని మహేష్, సిరిపంగి శ్రీనివాస్, ఉడుతల లవ కుమార్, గ్యార వెంకటేష్, శ్రీనునాయక్, మారగోని సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం



పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ దండు శ్రీను జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు మున్సిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య యాదవ్, సిపిఎం జిల్లా నాయకులు జిట్టా నాగేష్, బీజేపీ నాయకులు మాస శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు కూరెళ్ల లింగస్వామి, ఆగు అశోక్, మాజీ జెడ్పిటిసి సభ్యులు శేపూరి యాదయ్య, మాజీ కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, రేముడాల లింగస్వామి, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



**రాజపేట :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం రాజపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనిత, ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీడీవో నాగవేణి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ అనిల్ కుమార్, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలు, గ్రామపంచాయతీ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించి తెలంగాణ విశిష్టతను వివరించారు.

సూర్య

03-06-2025 మంగళవారం

# లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కు పంపిణీ

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణం 4వ వార్డులోని చిమట లింగయ్య యాదవ్‌కు 1,75,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి చేతుల మీదుగా వారి భార్య చిమట వెంకటమ్మకు చెక్కును అందజేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చల్లా నాగమ్మ వెంకన్న యాదవ్, పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, చిమట వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో, నిర్మాణంలో అక్రమాలు చేస్తే ఊరుకోను

## – ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో, నిర్మాణంలో అక్రమాలు చేస్తే ఊరుకోననీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని చీకటిమామిడి, కొంపెల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లులు పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు జరగాలని అన్నారు. చీకటి మామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరైన 21 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు. అనంతరం కొంపెల్లి గ్రామంలో భూమి పూజ చేసి ఆ గ్రామ లబ్ధిదారులకు కూడా ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇంటి నిర్మాణ ప్లాను లబ్ధిదారులకు ఉన్న స్థలాల ఆధారంగా వారికి శాశ్వతంగా ఉపయోగపడే విధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజయేందర్ రెడ్డి, అనంత లింగస్వామి, మాజీ సర్పంచ్‌లు మిర్యాల వెంకన్న, జాల వెంకన్న, తాటికొండ సైదులు, ఇంచార్జ్ ఎంపీడీవో విజయ భాస్కర్, ఇన్చార్జి తహసిల్దార్ నేలపట్ల నరేష్, మండల పంచాయతీ అధికారి కె.స్వరూప రాణి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో పంచాయతీ అధికారి మహమ్మద్ ఇబ్రహీం, సీనియర్ అసిస్టెంట్ మొయినుద్దీన్, ఏపీవో సురేష్, త్రిపురం అంజన్‌రెడ్డి,ఎంపిడివో,ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్పటిక లింగానికి హారతిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జ్ పనులను సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇంజనీర్‌లతో మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని సూచించారు. వ్యాపార వర్గాల కోరిక మేరకు రెండు అండర్ పాస్ లు అవసరమైన చోట నిర్మాణం చేపడుతుడంగా అందుకు అధికారులతో మాట్లాడి ఒప్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశంకు వ్యాపారస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల దేవదాసు, కాటం వెంకటేశం, జడల చిన్న మల్లయ్య యాదవ్, ఏర్పుల పరమేష్,బోడ స్వామి తదితరులు ఉన్నారు.

# నేటి నుండి భూ భారతి రెవిన్యూ సదస్సులు

## – మండల తహసీల్దార్ నాగార్జునరెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ ఆదేశాల మేరకు ఈ నెల 3 నుండి 11వ తేదీ నుండి మండలంలో భూ భారతి రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్ధార్ నాగార్జునరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల3 న వేపల సింగారం, 4న టౌన్‌హాల్, 5న లక్కవరం,6న అమరవరం, 9న బూరుగడ్డ, 10న మాచవరం, 10 మాచవరం, 11న లింగగిరి గ్రామాలలోని ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల నందు భూ భారతి రెవిన్యూ సదస్సులు జరుగుతాయని ఆయన తెలిపారు. రైతులు భూ భారతి రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వాలని వ్యాయామం తోటే చక్కటి ఆరోగ్యం లభిస్తుందని కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక జీవన విధానం, ఆహార పదార్థాల కల్తీ, ఉరుకుల, పరుగుల జీవితాలతో, మానసిక ఒత్తిడి వల్ల అనేక ఆనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ తప్పని సరిగా కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలన్నారు. ముఖ్యంగా విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పలు రకాల వ్యాధులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, పొట్ట జగన్మోహన్ రావు, పందిరి రఘువర ప్రసాద్, విద్యాసాగర్, గడ్డం నరసయ్య, చిగురుపాటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి రెవెన్యూ సదస్సులు

## 3వ తేదీ నుండి 18వ తేదీ వరకు

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## చింతపల్లి తహిసిల్దార్ రమాకాంత్ శర్మ

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని 22 రెవెన్యూ గ్రామాలలో 3వ తేదీ మంగళవారం నుండి 18వ తేదీ వరకు ఆయా గ్రామాలలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు చింతపల్లి తహిసిల్దార్. రమాకాంత్ శర్మ తెలిపారు. దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆయా గ్రామాలలో పట్టా ఉన్న రైతులు, సొంత భూమి ఉన్న రైతులు, ఏమైనా సమస్యలు ఉంటే ఆయా గ్రామపంచాయతీలలో ఏర్పాటుచేసిన సదస్సులో అప్లికేషన్ పెట్టుకుంటే సత్వరమే పరిష్కరిస్తామని వారు అన్నారు. ఆయా గ్రామాలలో ఉన్న సమస్యలను తీరుస్తామని వారు తెలిపారు. ఆయా గ్రామాలలోని రెవెన్యూ అధికారులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు ఉంటారని వారు తెలిపారు. మొదటి రోజు మూడో తేదీ నెల్వలపెల్లి, వర్కాల, నాలుగో తేదీ కొక్కిరాల గౌరారం, పీకే మల్లేపల్లి, ఐదవ తేదీ తిరుమలాపురం, మదనాపురం, ఆరవ తేదీ ఉమ్మంతాలపల్లి, కురుమేడు, 9వ తేదీ నర్సర్లపల్లి, గోడకొండ్ల, పదవ తేదీ తీదేడు, పోలేపల్లి రాంనగర్, 11వ తేదీ చింతపల్లి, ఉమ్మాపురం, 12వ తేదీ అనాజిపురం, తక్కల్లపల్లి, 13వ తేదీ గడియ గౌరారం, కురుమ పెల్లి, 16వ తేదీ ఉప్పరపల్లి, వింజమూరు /కృష్ణరాయుని పెల్లి, 17వ తేదీ మల్లారెడ్డిపల్లి, 18వ తేదీ చాకలి షేర్‌పల్లి ఆయా గ్రామాలలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు తహిసిల్దార్ రామకాంత్ శర్మ తెలిపారు.

# పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన టాపర్లకు షీల్డ్‌ల అందచేత

చింతలపాలెం,మేజర్‌న్యూస్ః మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల స్థాయిలో టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులైన చంద్రిక, శ్రీలక్ష్మీలకు సోమవారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నగదుతో పాటు షీల్డ్‌లను,నగ దును అందచేశారు. కార్యక్రమంలో జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి ఎంఈవో శ్రీనివాస్, హెచ్‌ఎం సత్తిరెడ్డి, దొంగల వీరబాబు, పిల్లి లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.